క్లుప్తంగా

హుండీ సొమ్ము లెక్కింపు



హుండీ సొమ్ము లెక్కిస్తున్న సిబ్బంది

కడప కల్చరల్: దేవుని కడప సోమేశ్వరాలయ, మోచంపేటలోని ప్రసన్న విశ్వేశ్వర ఆలయాల్లో హుండీ సొమ్మును గురువారం లెక్కించారు. కడప గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈఓ ఎ.శ్రీధర్, దేవాదాయశాఖ అధికారి ప్రసాద్, అర్చకులు, సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. మోచంపేట శివాలయంలో ఈ ఏడాది మార్చి 27 నుంచి నేటి వరకూ రూ. 29,430, దేవుని కడప సోమేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది జూన్ 24 నుంచి నేటి వరకు రూ.93,216 లభించినట్లు తెలిపారు.

దుప్పట్లు అందజేత



దుప్పట్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కడప కల్చరల్: కడప నగరంలోని స్థానిక చర్చి, ఆలయాలు, ప్రముఖ కూడళ్లు, ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న నిరాశ్రయులు, పేదలకు అన్నమయ్య, కడప లయన్స్ క్లబ్ ప్రతినిధులు దుప్పట్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.చిన్నపరెడ్డి, ఆదిభట్ల వెంకట సుబ్బయ్య, పోతుల వెంకట్రామిరెడ్డి, కొందూరు జనార్దన్‌రాజు, కె.సంజీవరెడ్డి, కొండారెడ్డి, గౌరీశంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరిపడా బస్సులు నడపాలి



మాట్లాడుతున్న మైల జనార్దన్

కడప రూరల్: కడప నగరం రిమ్స్ సమీపంలోని కేంద్రీయ విశ్వ విద్యాలయం విద్యార్థులకు సరిపడా బస్సులు నడపాలని కేవీ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు మైల జనార్దన్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో దాదాపు 800 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 55 మంది ఉండాల్సిన బస్సుల్లో 80 మందికి పైగా ప్రయాణిస్తున్నారన్నారు. వెంటనే వారికి సరిపడా బస్సులు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు పాల్గొన్నారు.

కళాశాల పరిశీలన

ఏఎఫ్‌యూ: తిరుపతిలోని చదలవాడ అరుణ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జి. విశ్వనాథకుమార్ గురువారం ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కళాశాల చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, మేనేజ్‌మెంట్ ప్రతినిధులు రంగనాథన్ ఆయనను జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి.ప్రత్యూష, ఎస్.ప్రదీప్‌కుమార్, అనిల్ పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు



వృద్ధురాలి మృతదేహాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్తున్న మేము సైతం సంస్థ సభ్యులు

కడప కోటిరెడ్డిసర్కిల్: కడప నగరం రవీంద్రనగర్‌కు చెందిన ఓ వృద్ధురాలు నగర శివారులోని పద్మావతి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతూ గురువారం మృతి చెందారు. మేముసైతం సేవా సంస్థ ప్రతినిధులు ఆశ్రమానికి చేరుకుని వృద్ధురాలికి హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. గతంలో మృతురాలి భర్తకు ఎవరూ లేక పోవడంతో సంస్థ సభ్యులే అంత్యక్రియలు నిర్వహించారని ఆశ్రమ నిర్వాహకులు రాంబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రామరాజు, రాము, శివరాం, నరసింహా, కిశోర్, పుల్లయ్య, నాగేశ్వరరావు, గురవయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాల వితరణ



నిత్యావసరాలను అందజేస్తున్న విద్యుత్తు ఉద్యోగుల సంఘం నాయకులు

కడప కార్పొరేషన్: కడప నగరం పాత రిమ్స్‌లోని అల్ షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రానికి విద్యుత్తు ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.50 వేల విలువ గల నిత్యావసర సరకులు గురువారం అందజేశారు. విద్యుత్తు శాఖ పర్యవేక్షక ఇంజినీరు ఎస్.రమణ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను అక్కున చేర్చుకున్న అల్‌షిఫా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చలపతి, ఫయాజ్ బేగ్, డీఈ హరిసేవ్యానాయక్, డిఈ నాగేశ్వరెడ్డి, ఏఈ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

అమ్మకు.. అభయం

గర్భధారణ అనగానే తల్లి మనసు పులకిస్తుంది. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం జరిగేదాకా.. బిడ్డ కోసం ఆమె పడే తపన వర్ణనాతీతం. తన బిడ్డ ఎలా ఉందో తెలుసుకునేందుకు ఆరాటపడుతుంది. స్కానింగ్ చేయడం ద్వారా బిడ్డ ఆరోగ్య సంరక్షణకు వైద్యులు సూచనలిస్తున్నారు. విలువైన ఈ స్కానింగ్ సేవలు కడప నగరంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో 2022-23 నుంచి ఉచితంగా లభిస్తున్నాయి.

- 2022-23 నుంచి గర్భిణులకు అందుబాటులో సేవలు
- అబ్దుల్‌నబీ స్ట్రీట్ పీహెచ్‌సీలో ఉచితంగా స్కానింగ్



అబ్దుల్‌నబీ స్ట్రీట్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



స్కానింగ్ యంత్రం

కడప రూరల్: గర్భిణి దశలో తల్లీ, బిడ్డ ఆరోగ్య సంరక్షణకు స్కానింగ్ సేవలు ఎంతో కీలకం. 2023-24 సంవత్సరంలో అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కడప నగరంలోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ స్కానింగ్ సేవలను ఉచితంగా అందించాలని సంకల్పించింది. ఆ మేరకు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్కానింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. కడప నగరంలో మొత్తం 13 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉండగా, అబ్దుల్‌నబీ స్ట్రీట్ (నకాష్) పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ స్కానింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి. గతంలో పాత రిమ్స్ ఆవరణలోని రాధాక్రిష్ణనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ సేవలు ఉండేవి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక్కడ సేవలు నిలిచిపోయాయి.

విలువైన సేవలు ఉచితంగా....

అబ్దుల్‌నబీ స్ట్రీట్‌లో ఏర్పాటుచేసిన పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రతినెలా 9వతేదీన గైనకాలజిస్ట్ వచ్చి గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ చేయిస్తున్నారు. గర్భిణికి మూడో నెల నుంచి తొమ్మిది నెలల వరకు అవసరమైతే స్కానింగ్ చేస్తున్నారు. ఆరో నెలలో మాత్రం ట్రిఫా స్కానింగ్‌కు కడప సర్వజన ఆసుపత్రికి పంపుతున్నారు. పుట్టబోయే బిడ్డ హార్ట్ బీట్, ఎముకల పటుత్వం, పేగు మెడకు చుట్టుకోవడం వంటి సమస్యలతోపాటు ప్రసవ సమయం గుర్తించడానికి వీలు కలుగుతుంది. ఏవైనా సమస్యలుంటే వైద్యులు అందుకు తగిన మందులు సూచించడానికి ఆస్కారం ఉంటుంది. బయట స్కానింగ్ సెంటర్‌లో రూ.3 వేల నుంచి రూ 4 వేల వరకు అవుతుంది. ఈ ఆరోగ్య కేంద్రానికి ప్రతి నెలా 9న 30 నుంచి 40 మందికి పైగా స్కానింగ్ సేవలను వినియోగించుకుంటున్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ప్రధానంగా గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు కోసం ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నాం. ప్రతి నెలా 9న గైనకాలజిస్ట్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు ఉంటాయి. అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ చేస్తాం. ఎవరైనా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చు.

– డాక్టర్ రచనా చక్రవర్తి, పీహెచ్‌సీ, అబ్దుల్ నబీ స్ట్రీట్, కడప

గోశాలలో గోవుల సంరక్షణకు చర్యలు

నగరపాలక కమిషనర్ మనోజ్ రెడ్డి



గోవులకు మేత వేస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి

కడప కార్పొరేషన్: గోశాలలో వసతులు కల్పించి.. గోవులను సంరక్షిస్తామని నగర పాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి అన్నారు. స్థానిక చింతకొమ్మదిన్నె పరిధిలోని బుగ్గ అగ్రహారం వద్ద గోశాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గోవులకు ఆహారందించేందుకు 12 మంది సిబ్బంది, వైద్య అందించేందుకు ఇద్దరు వెటర్నరీ అసిస్టెంట్లు ఉన్నారని తెలిఆపారు. నగరంలో రోడ్ల రోడ్లపై గోవులు తిరగడంతో ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని, ప్రమాదాలకు గురికాకుండా వాటిని గోశాలకు తరలించడం మంచిదన్నారు. గోశాలలో పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబరు 1న బ్రాహ్మణ వన భోజనం

కడప కల్చరల్: కార్తీక మాసం సందర్భంగా డిసెంబర్ 1న వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమైక్య బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు జీవీ.శివరావు, చైర్ పర్సన్ గోపీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. కడప శివారులోని రామాంజనేయపురం సాయిశ్రీనివాస గార్డెన్‌లో వనభోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్త నండూరి శ్రీనివాసన్ ప్రవచనం ఉంటుందన్నారు. బ్రాహ్మణులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో

డిసెంబరు 1న సామూహిక హిందూ ఐక్య కార్తీక వన భోజన సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవాధ్యక్షుడు బ్రాహ్మణపల్లి చంద్రమౌళీశర్మ, జిల్లా అధ్యక్షుడు మూర్తిరాజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీధర్‌శర్మ తెలిపారు. కడప–చెన్నై రోడ్డు లోని శివప్రియ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం ఉంటుందని, ఉదయం ఆరు గంటల నుంచి వివాహంకాని యువతీ, యువకులకు స్వయంవర పార్వతీ మహాయజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. హిందూ ధర్మ ప్రచారక్ రాధామనోహర్ దాస్, సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి హాజరవుతారని తెలిపారు.

వాటర్ గండి శివాలయంలో

కడప నగర శివారులోని వాటర్ గండి శివాలయంలో బ్రాహ్మణుల కార్తీక వన భోజనాల కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నారు. శివాలయం వద్దగల మామిడి వనంలో ఉదయం 9 గంటల నుంచి ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటలకు శివునికి అభిషేకం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి వన భోజన కార్యక్రమం నిర్వహిస్తారు.

గొప్ప కథారచయిత కేతు విశ్వనాథరెడ్డి

సాహిత్య అకాడమీ సభలో ఆచార్య పి.పద్మ



ఆచార్య కాత్యాయనివిద్మహేను సన్మానిస్తున్న వైవీయూ అధికారులు, అధ్యాపకులు

వైవీయూ: అభ్యుదయ రచయితగా పీడితుల పక్షాన నిలిచిన గొప్ప కథారచయిత కేతు విశ్వనాథరెడ్డి అని వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ అన్నారు. స్థానిక వైవీయూలోని కవయిత్రి మొల్ల సమావేశ మందిరంలో తెలుగు రచయిత కేతు విశ్వనాథరెడ్డి రచనలపై సాహిత్య కార్యక్రమం గురువారం జరిగింది. రిజిస్ట్రార్ మాట్లాడుతూ దేశంలోని 24 భాషల అభివృద్ధికి సాహిత్య అకాడమీ కృషి చేస్తోందన్నారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రైతుల దుర్భర జీవితం, వారి ఆకలి బాధలు కేతు విశ్వనాథరెడ్డి రచనల్లో కనిపిస్తాయన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కాత్యాయని విద్మహే మాట్లాడుతూ వర్తమాన సామాజిక దుర్మార్గాలను సాంస్కృతిక కోణం నుంచి ఎదుర్కొన్న రచయిత కేతు విశ్వనాథ రెడ్డి తెలిపారు. కులమత అసంబద్ధాలు, అపోహలు తొలగిపోవాలంటే ఆయన కథలు చదవాలన్నారు. రెక్కల కథ ద్వారా స్త్రీలలో ఆత్మస్థైర్యం నింపారని, నేర్చుకునే అమ్మాయిలే ఈ సమాజానికి అవసరమని చెప్పారన్నారు. సాహిత్య సాంస్కృతిక విప్లవం కేతు విశ్వనాథరెడ్డి తన రచనల ద్వారాచేశారని సభాధ్యక్షురాలు ఆచార్య ఎం.ఎం. వినోదిని అన్నారు. ఈ కార్యక్రమంల ఆచార్యులు ఎన్.ఈశ్వరరెడ్డి, జి.పార్వతి, కంకణాలగంగయ్య, రమాదేవి, అలపర్తి పిచ్చయ్య చౌదరి, కృష్ణకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పునరావాస కేంద్రం సందర్శన



చిన్నారులతో కార్యక్రమ నిర్వాహకులు

కడప కల్చరల్: నగరంలోని పాత రిమ్స్ వద్ద గల అల్‌షిఫా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని గురువారం నగర శివారులోని నారాయణ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు సందర్శించారు. చిన్నారులు శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్ఐ రామకృష్ణ శర్మ మాట్లాడుతూ మానసిక, శారీరక దివ్యాంగుల్లో కూడా ప్రతిభ ఉంటుందని, దాన్ని ప్రోత్సహించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలన్నారు. ఏజీఎం చెన్నకేశవరాజు మాట్లాడుతూ దివ్యాంగ బాలల పట్ల బాధ్యతగా ఉంటూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ప్రిన్సిపల్ కల్పన మాట్లాడుతూ దివ్యాంగులకు తప్పక సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, శిరీష, తేజస్విని, అల్‌షిఫా, తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనల పట్ల ఆసక్తి పెంచేలా శిక్షణ



కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

వైవీయూ: పరిశోధనల పట్ల ఆసక్తి పెంచేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని వైవీయూ వృక్ష శాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ ఎ.మధుసూదన్‌రెడ్డి అన్నారు. కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో హెర్బేరియం విధానాలపై నిర్వహిస్తున్న జాతీయ కార్యాచరణ కార్యక్రమం ముగింపు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు డా.పి.సుబ్రహ్మణ్యం హెర్బేరియం తయారీ విధానాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయన్నారు. అనంతరం విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్, డా.సురేష్‌బాబు, డా.వై. సావిత్రి, రాజశేఖరరెడ్డి, తిలక్ విద్యాసాగర్, శివరామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

సామాజిక విలువలపై విద్యార్థులకు అవగాహన



ప్రతిభ చూపిన విద్యార్థులతో అతిథులు

కడప కల్చరల్: నేటి బాలలకు మానవతా విలువలను నేర్పాల్సిన అవసరం ఉందని మానవత సంస్థ సెంట్రల్ కమిటీ డైరెక్టర్ రాటాల గోపి పేర్కొన్నారు. కడప నగరంలోని గౌరీ మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులకు సామాజిక విలువలపై గురువారం అవగాహన కల్పించారు. రాటాల గోపి మాట్లాడుతూ శాంతి భద్రతలు నెలకొల్పేందుకు బాల్యం నుంచే రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలు నెరవేరుస్తూ నిజమైన భారత పౌరుడిగా జీవించాలని సూచించారు. సంస్థ సభ్యుడు భూపతి రాయల్ మాట్లాడుతూ మానవతా లక్ష్యాలపై అవగాహన కల్పిస్తూనే బాధ్యత అంటే ఎలా ఉంటుందో వివరించారు. ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ మాట్లాడుతూ పెద్దలు చెప్పిన మాటలను తప్పకుండా పాటించాలని కోరారు. అనంతరం నైతిక విలువలను పాటిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

జన ఔషధి కేంద్రంలో నాణ్యమైన ముందులు



ఔషధ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుబాషిణి

కడప అగ్రికల్చర్: ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రం ద్వారా ప్రజలకు నాణ్యమైన ముందులు లభిస్తాయని జిల్లా సహకార అధికారి జి.సుబాషిణి పేర్కొన్నారు. కడప నగరం నాగరాజుపేటలోని జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం కమర్షియల్ కాంప్లెక్స్ రూమ్ నెంబర్–22లో గురువారం జన ఔషధ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబాషిణి మాట్లాడుతూ జన ఔషధ కేంద్రంలో తక్కువ ధరకే మందులు లభిస్తాయన్నారు. వీటి ద్వారా వినియోగదారులకు డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ సహకార అధికారి సద్యానంతం, ఖాదర్‌వలి పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రమోద

కడప కోటిరెడ్డిసర్కిల్: ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగిఉండాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రమోద తెలిపారు. నగరంలోని ఆర్తి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలబాలికల రక్షణ నిమిత్తం అందుబాటులో ఉన్న నిర్భయ యాక్టు, పోక్సో చట్టాల గుర్తించి అందరూ తెలుసుకోవాలన్నారు. శారీరక, మానసిక, సైబర్ వయోలెన్స్ నుంచి ఎలా బయటపడాలలో కొంత అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్తీ హోం సెక్రటరి దుర్గాకుమారి, హెడ్మాస్టర్ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

జేఎస్‌ఓఎస్‌ఓకు వాషింగ్ మిషన్ అందజేత



చిన్నారుల మధ్య దాతలు, అతిథులు

కడప కోటిరెడ్డిసర్కిల్: కడప నగరం ప్రకాశ్ నగర్‌లోని జేఎస్‌ఓఎస్ ఆర్గనైజేషన్‌కు దాతలు వాషింగ్ మిషన్‌ను గురువారం అందజేశారు. నగరానికి చెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన కుటుంబీకులు సాయిప్రతాప్‌రెడ్డి, మధురిమ, పునీత్‌కుమార్, సురేంద్ర, కాశీ విశ్వనాథ్, రెడ్డెయ్య జేబీవీఎస్ ప్రిజర్వ్ సేవా సమితి ప్రతినిధి అశోక్‌కు వాషింగ్ మిషన్ అందజేశారు.

నేడు జాబ్‌మేళా

కడప కోటిరెడ్డిసర్కిల్ : జిల్లా ఉపాధి కార్యాలయం, నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎ.సురేష్‌కుమార్ తెలిపారు. అమర్‌రాజా గ్రూప్, అపోలో ఫార్మసీ, అభి గ్రీన్ టెక్నాలజీస్ కంపెనీలలో టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బిఈడి, ఎం.ఫార్మసీ, డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. 18–35 సంవత్సరాలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారికి హోదాను బట్టిరూ. 10–20 వేల వరకు వేతనం ఉంటుందన్నారు. విద్యార్హతలకు సంబంధించిన ధృవపత్రాలు, ఫొటోలతో ఆసక్తి గల యువత జాబ్‌మేళాకు రావాలన్నారు.

కమలాపురంలో: కమలాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. అభి గ్రీన్ టెక్నాలజీస్, అల్ డిక్సన్, యంగ్ ఇండియా కంపెనీలలో పనిచేసేందుకు టెన్త్, ఇంటర్, డిప్లొమా అగ్రికల్చర్, డిగ్రీ, పీజీ చదివిన వారు అర్హులన్నారు. అభ్యర్థులు 19–30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలన్నారు. తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, ఫొటోలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఎంపికైన వారికిరూ. 10–25 వేల వరకు వేతనం ఉంటుందన్నారు.

వేములలో: వేముల ప్రభుత్వ ఐటీఐలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా, యంగ్ ఇండియా, అమర్‌రాజా గ్రూప్ కంపెనీలలో పనిచేసేందుకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ చదివిన వారు 18–45 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ. 11,875 వేతనం ఉంటుందన్నారు.

నిరాశ్రయులకు చేయూత



నిరాశ్రయులకు భోజనం వడ్డిస్తున్న ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

వైవీయూ: హెల్పింగ్ హ్యాండ్స్ కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆంగ్ల శాఖ విద్యార్థులు కడప జెడ్పీ ఆవరణలోని ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అనాథలు, వృద్ధులకు గురువారం పండ్లు, భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, ఆశాలత, కేశవరెడ్డి, రాజనారాయణ, అజ్మతుల్లా పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త

మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా



జ్యోతిరావు పూలె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం ఎమ్.అంజాద్‌బాషా, నరేన్ రామాంజులరెడ్డి, తదితరులు

కడప కార్పొరేషన్: మహాత్మా జ్యోతీ రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయనతోపాటు మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రా రెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జి నరేన్ రామాంజులరెడ్డి పూలే చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజద్ బాషా మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పూలే అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. మహనీయులను స్మరించుకుంటూ వారు వేసిన బాటలో అందరూ పయనించాలని కోరారు. కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి మాట్లాడుతూ మహాత్మా అని పిలిపించుకున్నవారిలో ఒకరు పూలే, మరొకరు గాంధీ అన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పూలే, గాంధీ, అంబేడ్కర్ అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాల సాధనకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, పార్టీ నాయకులు పులి సునీల్ కుమార్, రెడ్యంవెంకటసుబ్బారెడ్డి, సీహెచ్.వినోద్‌కుమార్, బీహెచ్.ఇలియాస్, వేణుగోపాల్‌నాయక్, దాసరి శివప్రసాద్, దేవిరెడ్డి ఆదిత్య, శివయాదవ్, గంగరాజు, రామ్‌లక్ష్మణ్ రెడ్డి, త్యాగరాజు, సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షఫీ, సుబ్బరాయుడు, శ్రీరంజన్ రెడ్డి, రామచంద్రయ్య, మల్లికార్జున, సింధే రవి, బలరాం మోహన్, ఆర్‌వీ.రమణ, పవర్ అల్తాఫ్, మున్నా, నాగరాజు, జఫ్రుల్లా, పత్తిరాజేశ్వరి, ఉమామహేశ్వరి, నారాయణమ్మ, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమకారుడు పూలే

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: కుల వ్యవస్థ నిర్మూలనకు అనునిత్యం పోరాడిన సామాజిక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు. నగరంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో పూలె చిత్ర పటానికి పూలమాల వేసి గురువారం నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి సారిగా బాలికలకు పాఠశాల ప్రారంభించిన గొప్ప మహనీయుడు పూలే అన్నారు. నేడు మతం, కులం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను విడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయవర్ధన్, వేణు, పవన్, యాదాద్రి, నవీన్, సురేంద్ర మౌలాలి, ఖాదర్ వలి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో......

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డీ.విజయజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ×విద్య లేకుండా జ్ఞానం ఉండదు. జ్ఞానం లేకుండా నైతిక విలువలు ఉండవు. నైతిక విలువలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. దిగువ తరగతులు సరైన విద్య పొందినప్పుడే ఈ అంశాలు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సుశీల్ కుమార్, చిన్న కుళ్లాయప్ప, సయ్యద్ సలావుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, మామిళ్లబాబు, గౌస్‌పీర్, పి.డి.సంజయ్‌కాంత, హరిప్రసాద్, గఫార్, చందు, చక్రి, శ్రీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు



పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పూలేకు ఘన నివాళి

కడప సెవెన్‌రోడ్స్: ప్రజాస్వామికవాది మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గురువారం ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి పూలే అందించిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గున్న జయరాం, మల్లయ్య, కృష్ణయ్య, రమణ, నూకల పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

కడప ఎడ్యుకేషన్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని పీడీఎస్‌యూ ఉపాధ్యక్షుడు అంకన్న అన్నారు. కడప రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో పూలే వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అన్నారు. భార్యకు విద్య నేర్పించి తన ద్వారా ఎందరో మహిళలకు విద్య అందించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్, మహేష్, జగదీశ్వర్ రెడ్డి, వంశీరెడ్డి, పురుషోత్తం, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు రూపుమాపిన పూలే

సామాజిక అసమానతలు రూపు మాపేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అభినందనీయం అని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని బాలాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ పూలే నుంచి స్ఫూర్తి పొంది ఎందరో సంఘ సంస్కరణలు చేపట్టారన్నారు. స్వయం కృషితో దేశానికి వెలుగుదివ్వె అయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహబూబ్‌పీరా, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల ఆధ్వర్యంలో

కడప కార్పొరేషన్: సమ సమాజ నిర్మాణం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని ఏపీ ట్రాన్స్‌కో చీఫ్ ఇంజినీర్ ఎల్.క్రిష్ణమనాయుడు కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక శంకరాపురంలోని ట్రాన్స్ కో నిలయంలో విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాషా, శ్రీనివాసరావు, రామచంద్రమూర్తి, ఈఈలు రవీంద్ర, నారాయణస్వామి, చంద్రశేఖర్, సుబ్రమణ్యం, మూర్తి, వీరభద్రయ్య పాల్గొన్నారు.